బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

మిరుదొడ్డి నవంబర్ 11: మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన బాధితులకు సోమవారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మహ్మద్ రహీమొద్దీన్‌కు రూ. 39 వేలు, కోల పృథ్వీరాజ్‌కు రూ.15వేల చొప్పున సీఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. మిరుదొడ్డి మాజీ ఎంపీటీసీ గొట్టం బైరయ్య, నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

సిద్దిపేట, నవంబర్ 11 : మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ మంపు గ్రామాలకు ప్యాకేజీలు, పరిహారాలు,అందించాలని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున సీపీఎం సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రజావాణిలో కలెక్టర్ మనుచౌదరికి వినతి పత్రం అందజేశారు. కాలనీలోని ప్రధాన రహదారుల మరమ్మతులు, డ్రైనేజీ, విద్యుత్, మంచినీటి సౌకర్యాల ఏర్పాటు సరైన విధంగా లేదని, నిర్వాసిత కుటుంబాల్లోని యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు అందించడానికి ప్రభుత్వం శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి ఆర్థిక సాయం అందించాలన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామని గోపాలస్వామి, సందబోయిన ఎల్లయ్య, గోడ్డు బార్ల భాస్కర్, సీపీఎం నాయకులు బండ్ల స్వామి, సంధింటి రంగారెడ్డి, జాలిగాపు శిరీష, కర్ణకంటి వెంకటాచారి, ఇప్పకాయల శోభ, బక్కెల్లి బాలకిషన్, మల్లేశం గణేశ్, నాయకులు ఉన్నారు.

విద్యార్థులు చదువుల్లో రాణించాలి

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

గజ్వేల్, నవంబర్ 11 : విద్యార్థులు చదువులో రాణించాలని అప్పుడే అనుకున్న లక్ష్యం నెరవెరుతుందని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. సోమవారం ప్రజ్ఞాపూర్‌లోని మైనార్టీ గురుకుల పాఠశాలలో నిర్వహించిన మౌలానా అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశారని, గురుకులాలను గ్రామీణ, పట్టణ ప్రాం త విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మౌలానా అబ్దుల్ కలాం ఆశయాలకు అనుగుణంగా ప్రతి విద్యార్థి చదువులో రాణించి ఉన్నత స్థాయిలో నిలవాలన్నారు. కార్యక్రమంలో ఏంఈవో కృష్ణ, ఏఎంసీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, జాఫర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు రేబర్తి విద్యార్థిని

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 11: మద్దూరు మండలంలోని రేబర్తి ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న భార్గవి జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం, మండల విద్యాశాఖ అధికారి వరదరాజు తెలిపారు. సోమవారం భార్గవిని ఎంఈవో తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఎం ఈవో మాడ్లడుతూ ఇటీవల హుస్నాబాద్‌లో జరిగిన ఎస్‌జీఎఫ్ బాలికల రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో భార్గవి ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అదేవిధంగా పాఠశాలకు చెందిన ఎస్. వైష్ణవి, భానుచంద్ అనే మరో ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ నెల 25 నుంచి 29 వరకు చత్తీస్ ఘడ్‌లోని మహాసముద్ర జిల్లాలో జరగనున్న 68వ ఎస్‌జీఎఫ్ హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొననున్నట్లు వివరించారు.

మందు బాబులకు జరిమానా

సిద్దిపేట టౌన్, నవంబర్ 11 : మద్యం తాగి వాహనాలు నడిపిన మందు బాబులకు సిద్దిపేట న్యాయస్థానం సోమవారం జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. సిద్దిపేట ట్రా ఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ వివరాల ప్రకారం.. ట్రాఫిక్ సర్కిల్ పరిధిలోని నర్సాపూర్, ఎంపీడీవో చౌరస్తాలతో పాటుగా రాజీవ్ రహదారిపై పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 20 మంది మందు బాబులను పట్టుకొని, ఈ మేరకు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు ముందు హాజరు పరిచామన్నారు. విచారణ జరిపిన న్యాయమూర్తి వాహనదారులకు రూ. 35, 500 జరిమానా విధించారని తెలిపారు.

నిరుపేదలకు ఆర్థిక సాయం

సిద్దిపేట టౌన్, నవంబర్ 11 : సిద్దిపేట ఫౌండేషన్ నిరుపేదలకు అండగా నిలుస్తున్నదని సిద్దిపేట ఫౌండేషన్ అధ్యక్షుడు లేయిక్ అన్నారు. పట్టణానికి చెందిన నజీర్ సిద్దిపేట ఫౌండేషన్ స్థాపించి నిరుపేదలకు సాయం చేస్తున్నారు.అందులో భాగంగా సోమవారం పంద మందికి పైగా రూ. 500 చొప్పున న్యాయవాది కరీం పేదలకు పంపిణీ చేశారు. ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పేదలకు పంపిణీ చేస్తున్న కరీం

ఆలయాల్లో భక్తుల పూజలు

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 11: కార్తిక రెండో సోమవారాన్ని పురస్కరించుకొని మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లోని శైవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ధూళిమిట్ట మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైనటువంటి బెక్కల్ శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, నిర్వహించారు. మద్దూరు మండల కేంద్రంలోని రామాలయంలో అర్చకుడు పానుగంటి తిరుపతయ్య ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆయా ఆలయాల వద్ద మహిళలు కార్తిక దీపాలను వెలిగించారు.

మద్దూరు రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

హామీలు నెరవేర్చడంతో ప్రభుత్వం విఫలం

- కాంగ్రెస్ పాలనపై తిరగబడుతున్న ప్రజలు
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

రాయపోల్, నవంబర్ 11 : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పూర్తిగా విఫలమైందని, దీంతో ప్రజలు ప్రభుత్వ పాలనపై తిరగబడుతున్నారని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన రాయపోల్ మండలం కొత్తపల్లిలో విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా ఇష్టారాజ్యంగా పాలన కోనసాగించడంతో ప్రజలు అసహించుకుంటున్నట్లు విమర్శించారు. గత పదేండ్ల కేసీఆర్ పాలనలో ఎక్కడ కూడా ప్రజలకు ఎలాంటి లోటు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిచారని గుర్తు చేశారు. రైతులు పండించిన ధాన్యం కళ్లాలోనే ఉన్నాయని వాటిని వెంటనే కొనుగోలు చేయడంలో అటు ప్రభుత్వం, ఇటు అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. పత్తి పంటను సీసీఐ ద్వారా కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. కేవలం ప్రభుత్వ ప్రచారం తప్ప ప్రజలకు చేసిందేమిలేదని విమర్శించారు.

కొత్తపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి,నాయకులు

ఎమ్మెల్యే పరామర్శ..

రాయపోల్, నవంబర్ 11 : రాయపోల్ మండల బీఆర్ఎస్ నాయకులు కొత్తపల్లి గ్రామానికి చెందిన రాజారాం మధు వారి అన్న రాజయ్య ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సోమవారం కొత్తపల్లి గ్రామంలో పర్యటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ జడ్పీటీసీ యాదగిరి, మండల అధ్యక్షుడు వెంకటేశ్వర శర్మ, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు రాజిరెడ్డి, నాయకులు ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

రోడ్లపై ధాన్యాన్ని ఆరబోయొద్దు

తొగుట : పెద్దమాసాన్‌పల్లి గ్రామ శివారులో రైతులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

తొగుట, నవంబర్ 11 : రోడ్లపై ధాన్యాన్ని అరబోసి ప్రమాదాలకు కారణమైతే అలాంటి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తొగుట సీఐ లతీఫ్ అన్నారు. సోమవారం పెద్దమాసాన్‌పల్లి గ్రామ శివారులో రోడ్లపై ధాన్యం అరబోసిన రైతులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. నిర్లక్ష్యంగా అరబోసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని రైతులకు సూచించారు. తొగుట ఎస్సై రవికాంతారావు, పోలీస్ సిబ్బంది, మండల ఆగ్రికల్చర్ అఫీసర్ నాగార్జున ఉన్నారు.

రోడ్లపై ధాన్యం ఆరబోస్తే చర్యలు తప్పవు

దుబ్బాక, నవంబర్ 11 : రోడ్లపై ధాన్యం ఆరబెడితే చర్యలు తప్పవని దుబ్బాక ఎస్సై గంగారాజు సూచించారు. సోమవారం దుబ్బాక మండలం అప్పనపల్లి, పెద్దగుండవెల్లి గ్రామాల రైతులకు రోడ్లపై ధాన్యం ఆరబెట్టవద్దని పోలీసులు అవగాహన కల్పించారు. రైతులు ఇష్టానురీతిగా ధాన్యం ఆరబెట్టడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, రాత్రి వేళలో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడి మృతి చెందుతున్నారని తెలిపారు. రోడ్ల పైన కాకుండా కల్లాల వద్దనే ఆరబెట్టాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల ని వారణకు రైతులు సహకరించాలని కోరారు.

కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

గజ్వేల్, నవంబర్ 11 : మండల పరిధిలోని దాచారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నామ్ ద్వారా పత్తి కొనుగోలు

గజ్వేల్, నవంబర్ 11 : తెలంగాణ కాటన్ అసోసియేషన్ సభ్యులు సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో సోమవారం పత్తి కొనుగోళ్లను నిలిపివేశారు. ఈ సీజన్‌లో ఎల్1, ఎల్2, ఎల్3 పేరిట కొత్త నిబంధనలు తీసుకరావడంతో జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు కొనుగోలు చేపట్టలేదు. దీంతో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్‌లో అధికారులు ఈనామ్ ద్వారా పత్తి, మొక్కజొన్నలను కొనుగోలు చేపట్టారు. సోమవారం మధ్యాహ్నం వరకు 160 క్వింటాళ్ల పత్తి, మొక్కజొన్నలను ఈనామ్ ద్వారా కొనుగోళ్లను వ్యాపారులు చేపట్టారు. మధ్యాహ్నం తర్వాత సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి కొనుగోళ్లకు మిల్లుల యాజమాన్యం అంగీకరించడంతో కొనుగోళ్లు కొనసాగాయి.

గజ్వేల్ వ్యవసాయ మార్కెట్‌లో పత్తిని పరిశీలిస్తున్న మార్కెట్ కార్యదర్శి జాన్‌వెస్లీ

మూఢనమ్మకాలపై 'కనువిప్పు'

చిన్నకోడూరు, నవంబర్ 10 : లేని పోని అనుమానాలతో మంత్రాలు తంత్రాలు అంటూ కక్షలు, కారుణ్యాలు పెంచుకొని కుటుంబాలను ఆర్థికంగా మానసికంగా కృంగిపోవద్దని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను అన్నారు. చిన్నకోడూరు మండలం గంగాపూర్‌లో ఎస్సై బాలకృష్ణ ఆధ్వర్యంలో కనువిప్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు రాజేశ్, భాస్కర్, యాదగిరి, నర్సింహులు, బాబు, మంజుల, రాజమణి, వెంకటేశ్ నాటకం, పాటల రూపంలో అవగాహన కల్పిం చారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలి

చేర్యాల, నవంబర్ 11 : మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో నిర్మాణం పూర్తి చేసుకొని ఉత్సవాలకు ముస్తాబవుతున్న మడేలయ్య దేవాలయానికి వెళ్లేందుకు మున్సిపాలిటీ పాలకవర్గం ప్రత్యేక చర్యలు తీసుకున్నది. సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ నిర్మాణ పనులు పరిశీలించి సకాలంలో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఆడెపు నరేందర్, కమిషనర్ నాగేందర్, నాయకులు పోషయ్య, శ్రీనివాస్, చంద్ర య్య, నర్సింహులు, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

సీసీ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్

మహిళా రక్షణ చట్టాలపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న తొగుట సీఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 11: సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశాల మేరకు సోమవారం తోగుట సీఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్, షీటీమ్ బృందంతో కలిసి మహిళ రక్షణ చట్టాలపై విద్యార్థులకు కొండపాక మండల కేం ద్రం లోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ వారి మాటలను నమ్మొద్దని, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే అంత మం చిదన్నారు. ఎవరైనా హేళనగా మాట్లాడితే మౌనం విడి తల్లిదండ్రులకు చెప్పుకోవాలని సూచించారు. లేని పక్షంలో డయల్ 100కు ఫోన్ చేసి పోలీసుల సాయం పొందాలన్నా రు. పాఠశాల ప్రిన్సిపాల్ గౌతమి, షీటీమ్ ఏఎస్సై శ్రీరాములు, షీ టీమ్ బృందం మ హిళా కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ..

మిరుదొడ్డి, నవంబర్11 : విద్యార్థులు చిన్ననాటి నుంచి కష్టపడి నిలువాలని మిరుదొడ్డి హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ అన్నారు. సోమవారం మిరుదొడ్డిలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల పట్ల మహిళలు, బాలికలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎస్‌వో స్వర్ణలత, మిరుదొడ్డి పోలీసులు పాల్గొన్నారు.

15న 'పుల్లూరు బండ' క్షేత్రంలో సామూహిక వ్రతాలు

సిద్దిపేట కమాన్, నవంబర్ 11 : సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు స్వయంభూ లక్ష్మీనరసింహాస్వామి క్షేత్రంలో సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలు, కల్యాణం జరుగుతాయని అర్చకులు తెలిపారు. ఈ మేరకు సోమవారం కార్యక్రమ కరపత్రాన్ని పాడిచేటి రామకృష్ణ, దేవస్థాన కమిటీ చైర్మన్ పుల్లూరు కనకయ్య, నాయకులు కుమ్మరి రాములు, గరిపెల్లి వెంకటి, జెల్ల సుధాకర్, ఒగ్గు మురళి, జీకురు పరమేశ్వర్, ఒగ్గు యాదగిరి, కనకయ్య, రామచంద్రం, రాకేశ్, భాను, కృష్ణ, కృష్ణమూర్తి శర్మ, విజయ్ కుమార్ ఆవిష్కరించారు. 13న పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

బాల కార్మికులు ఉంటే సమాచారమివ్వాలి

డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, సెక్రటరీ స్వాతి రెడ్డి

చిన్నకోడూరు నవంబర్ 11 : 18 ఏండ్ల లోపు ఆడ పిల్లలను ముట్టుకున్నా, అసభ్యంగా ప్రవర్తించినా చట్టరీత్యా నేరమని డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, సెక్రటరీ ఎస్. స్వాతి రెడ్డి అన్నారు. చిన్నకోడూర్ మండలం ఇబ్రహింనగర్ తెలంగాణ మోడల్ స్కూల్‌ను సోమవారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్‌లో భోజన నాణ్యత, వంటగది పరిసరాలు, నిల్వ ఉన్న ఆహార పదార్థాలను పరిశీలించారు. మీ ఇంటి దగ్గర ఎవరైనా బాల కార్మికులు ఉంటే 15100 హెల్ప్ లైన్‌కి కాల్ చేసి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమములో సతీశ్ కుమార్, ప్రిన్సిపాల్, తెలంగాణా మోడల్ స్కూల్, నీలిమ, స్పెషల్ ఆఫీసర్, న్యాయసేవ సిబ్బంది, శ్రీనివాస్, నిఖిల్ పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, సెక్రటరీ స్వాతి రెడ్డి

పత్తి కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలి

బెజ్జంకి, నవంబర్ 11 : మండలంలోని ముత్తన్నపేట గ్రామంలోని లక్ష్మీకటన్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. మండల పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. మండల కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన, రాంసాగర్ ప్రత్యేక నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు కాగా ఎమ్మెల్యే తాత్కాలిక గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, ఎంపీడీవో ప్రవీణ్, డీటీ గోపాల్, వైస్ చెర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రత్నకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దామోదర్, అధికారులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

వరద కాల్వ రీడిజైన్ చేయాలి

మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న రైతులు

హుస్నాబాద్, నవంబర్ 11: 13ఎల్ వరద కాల్వను రీడిజైన్ చేయాలంటూ హుస్నాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాల్వ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులు మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే కాల్వ భూసేకరణకు గ్రామ సభను ఏర్పాటు చేశారన్నారు. 13 ఎల్ వరద కాల్వ నిర్మాణం వల్ల తమకు ఉన్న కొద్దిపాటి భూమిని కోల్పోయి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు. దాదాపు 12 ఏండ్ల క్రితం నిర్మించిన డీ 4 కాల్వనే ఉపయోగంలోకి తీసుకువచ్చి రైతుల భూములు కాపాడాలని కోరారు. అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం అందజేసి గ్రామ సభను బహిష్కరించారు. రైతులు మహేశ్వర్‌రెడ్డి, బూర్గు కిష్ట స్వామి, జాల జ్యోతి కుమార్, పీతాంబర్, నవీన్, కోటి, తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే దేశిని చినమల్లయ్యకు నివాళి

హుస్నాబాద్, నవంబర్ 11: మాజీ ఎమ్మెల్యే దేశిని చినమల్లయ్య 8వ వర్ధంతి వేడుకలు హుస్నాబాద్ పట్టణంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు పచ్చిమట్ల రవీందర్‌గౌడ్, అయిలేని మల్లికార్జున్‌రెడ్డి, బొజ్జ హరీశ్, కవ్వ వేణుగోపాల్‌రెడ్డి, ఎలగందుల శంకర్, సుధాకర్, పూదరి శ్రీనివాస్, ఇల్లందుల తిరుపతి, మల్లయ్య, మల్లేశంగౌడ్, రాజయ్య, అయిలయ్య, పూదరి రాజు, శ్రీధర్, శ్రీనివాస్, రామస్వామి ఉన్నారు.

దేశిని చినమల్లయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

అబ్దుల్ కలామ్‌కు నివాళి

బహుమతులు అందజేస్తున్న ఎంఈవో ప్రభుదాస్

దుబ్బాక, నవంబర్ 11 : దుబ్బాక మైనార్టీ గురుకుల పాఠశాలలో సోమవారం అబ్దుల్ కలామ్ అజాద్ 136 జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. వ్యాస రచన, ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎంఈవో ప్రభుదాస్, సిబ్బంది పాల్గొన్నారు.

మరమ్మతులు చేయాలి

సమావేశంలో చర్చిస్తున్న పాలకవర్గం

చేర్యాల, నవంబర్ 11 : మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో రిపేర్‌కు వచ్చిన రోడ్లను మరమ్మతులు చేసేందుకు తీర్మానించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణిశ్రీధర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శానిటేషన్, నీటి సరఫరా, విద్యుత్ దీపాల ఏర్పాటు రోడ్ల మరమ్మతులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం సీసీ రోడ్లు లేని ప్రదేశాల్లో రోడ్లు నిర్మించడంతో పాటు గతంలో నిర్మించిన రోడ్లకు గుంతలు ఏర్పడితే వాటిని రిపేర్ చేయాలని తీర్మానించారు. కమిషనర్ నాగేందర్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శిగా శారద

చేర్యాల, నవంబర్ 11 : తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా మహి కార్యదర్శిగా మండలంలోని చుంచనకోట పాఠశాల ఉపాధ్యాయురాలు శారదను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు శాగా కైలాసం సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ శారద ఎస్సీ, ఎస్టీ టీచర్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 11 : రోడ్డు ప్రమాదంలో దంపతులు గాయపడిన సంఘటన సోమవారం కొండపాక మండలంలోని తిమ్మారెడ్డిపల్లి శివారులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఐనాపూర్‌కు చెందిన లక్ష్మీనర్సవ్వ–మల్లయ్య తిమ్మారెడ్డిపల్లి మీదుగా గజ్వేల్‌కు బైక్‌పై వెళ్తున్న క్రమంలో తిమ్మారెడ్డిపల్లి హోటల్స్ వద్ద వీళ్ల బైక్‌ను ఓకారు వెనుకల నుంచి ఢీ కొట్టడంతో మల్లయ్యకు తీవ్రగాయాలు కాగా, లక్ష్మీనర్సవ్వకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది వారికి ప్రథమ చికిత్స అందించడంతో పాటు సిద్దిపేట ప్రభుత్వ దవఖానకు తరలించారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

కాలేజీ ప్రాంగణంలో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్11 : మద్దూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో కొన్నేండ్లుగా విద్యుత్ స్తంభం విరిగి ప్రమాదకరంగా మారింది. దానిని తొలిగించడంలో స్థానిక విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. విరిగిన విద్యుత్ స్తంభం చుట్టూ విద్యార్థులు సంచరిస్తుంటారు. విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి విరిగిన విద్యుత్ స్తంభాన్ని తొలిగించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

నిరంతర సాధనతో విజయం

లక్ష్మీప్రసన్నకు బహుమతి అందజేస్తున్న ఉపాధ్యాయులు

కొండపాక (కుకునూరుపల్లి), నవంబర్ 11 : నిరంతర సాధనతో విజయాలు సాధించవచ్చని కొండపాక మండలంలోని బందారం పాఠశాల ప్రాధానోపాధ్యాయుడు రామచంద్రం అన్నారు. సోమవారం వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని లక్ష్మీప్రసన్నకు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రంగంలో నైనా అంకిత భావంతో నిరంతర సాధన చేస్తే విజయం వరిస్తుందన్నారు. ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, భాగ్యలక్ష్మి, రమేశ్, స్పోర్ట్స్ షూలు అందజేశారు.

వర్గల్ : నాచగిరిక్షేత్రంలో కార్తికదీపారాధన చేస్తున్న భక్తులు.

రాష్ట్ర స్థాయి క్రీడలకు విద్యార్థులు ఎంపిక

గజ్వేల్, నవంబర్ 11: రాష్